11th వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 116 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప గురువారం 1 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :116 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA THU 1 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur













# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక  PEN POWER TELUGU DAILY  ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1  సంచిక : 116  పేజీలు :8  సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)  ప్రచురణ : కడప  గురువారం 1 జనవరి 2026  వెల : 1/-రూ ॥

VOLUME :1  ISSUE :116  PAGES :8  EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )  PUBLISHED :KADAPA  THU 1 JANUARY 2026  PRICE : 1/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## 2026 సంవత్సరానికి అట్టహాసంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్...
## వెలిగిపోయిన స్కై టవర్

- మొదటగా 2026కి స్వాగతం పలికిన పసిఫిక్ దేశాలు
- న్యూజిలాండ్ ఆక్లాండ్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
- వర్షం కురుస్తున్నా స్కై టవర్ నుంచి బాణసంచా కాల్పులు
- అందరికంటే ముందు కొత్త ఏడాదిని చూసిన కిరిబాటి దీవి
- న్యూజిలాండ్ నార్త్ ఐలాండ్‌లో పలుచోట్ల రద్దయిన వేడుకలు



వివరాలు 7లో..

## ఆలయాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవు

### ఆ మూడు ఘటనలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరణ



- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులకు దిశానిర్దేశం
- ద్రాక్షారామం శివలింగం ధ్వంసం కేసులో నిందితుడి అరెస్ట్
- నంద్యాల ఆలయంలో వెండి వస్తువుల మాయంపై విచారణాధికారి నియామకం
- సింహాచలంలో భక్తుడి పట్ల దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై ఎఫ్ఐఆర్

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలోని దేవాలయాల్లో ఎలాంటి అక్రమాలు, అపచారాలు జరిగినా ఉపేక్షించేది లేదని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయాల పవిత్రతకు భంగం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా, వారు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇటీవల రాష్ట్రంలోని ద్రాక్షారామం,

వివరాలు 7లో..



## లోకేశ్ మార్క్

### విద్య, ఐటీ, నైపుణ్యంలో ఏపీ దూకుడు

- రికార్డు సమయంలో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ పూర్తి
- అమరావతిలో క్వాంటం వ్యాలీ, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు అడుగులు
- రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్న ఐటీ శాఖ
- 4 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, 1.45 లక్షల మందికి ఉద్యోగాలు
- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు.. కేంద్రం ప్రశంసలు
- అంతర్జాతీయంగా ఏపీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు

వివరాలు 7లో..

# "ఏ ఫర్ ఆంధ్రా"...
## 'మనీకంట్రోల్' ఇదే చెబుతోంది

- మనీకంట్రోల్ 2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్ విడుదల
- ఏ-జడ్ లిస్ట్‌లో 'ఏ' ఫర్ ఆంధ్రా అంటూ ఏపీకి ప్రత్యేక గుర్తింపు
- ఇండియాస్ న్యూ టెక్ డార్లింగ్ ఏపీనే అన్న మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి ఇది నిదర్శనమని ట్వీట్



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర సాంకేతిక ప్రగతిపై హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ ఆర్థిక వార్తా సంస్థ మనీకంట్రోల్ విడుదల చేసిన '2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్'లో ఆంధ్రప్రదేశ్‌కు దక్కిన ప్రత్యేక గుర్తింపును ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.

2025 సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మనీకంట్రోల్ సంస్థ ఈ ఏడాది దేశంలోని టెక్నాలజీ, స్టార్టప్ రంగాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై 'ఏ టు జడ్' (ూా-̣) పేరుతో ఒక ప్రత్యేక నివేదికను రూపొందించింది. ఇందులో ఇంగ్లీష్ అక్షరమాల ప్రకారం ఒక్కో అక్షరానికి ఒక్కో ట్రెండ్‌ను లేదా అంశాన్ని జోడించారు. ఈ జాబితా 'ఏ' (ూా) అక్షరంతో మొదలవ్వగా.. దానికి 'ఏ ఫర్ ఆంధ్రా' (ూా టశీతీ ూాఅంప్రతీఖ) అని నామకరణం చేయడం విశేషం.

దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. "2025 ఏ టు జడ్ జాబితా ఆంధ్రా పేరుతో మొదలైంది. భారతదేశపు నూతన టెక్ డార్లింగ్‌గా (×అంఖు'ం అవష్ వఎష్ట్ర ఖుతీశ్రీఱఅస్ర) ఆంధ్రా అవతరించింది. భవిష్యత్తును నడిపించే శక్తిగా రాష్ట్రం ఎదుగుతోంది" అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మారుతున్న టెక్నాలజీ ముఖచిత్రానికి, పెరుగుతున్న స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు ఇది నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు.

దేశీయ టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక శక్తిగా మారుతోందని, పెట్టుబడులకు, ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్ర బిందువుగా నిలుస్తోందని మనీకంట్రోల్ కథనం పేర్కొన్నట్లు సమాచారం. ఈ గుర్తింపు పట్ల ఐటీ వర్గాల నుంచి కూడా సానుకూల స్పందన వస్తోంది.

## ప్రపంచంలోనే అందరికంటే ముందుగా 2026కు స్వాగతం పలికిన కిరిబాటి

- కిరిబాటిలో గ్రాండ్‌గా 2026కు వెల్కమ్
- పసిఫిక్ దేశమైన కిరిబాటిలో మొదలైన న్యూ ఇయర్ వేడుకలు
- కిరితిమతి దీవికే క్రిస్మస్ ఐలాండ్ అని పేరు
- కిరితిమతిలో అడుగుపెట్టిన 2026




వివరాలు 7లో..




ఈ కొత్త సంవత్సరం మీ కలలన్నింటినీ నిజం చేయాలని కోరుకుంటూ... మీకు మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2026
Happy New Year **2026**

### ఒకే లాంచర్ నుంచి రెండు 'ప్రళయ్' క్షిపణులు...
## ప్రయోగం విజయవంతం

- భారత్ అమ్ములపొదిలో మరో అస్త్రం 'ప్రళయ్'
- వరుసగా రెండు మిసైల్స్ పరీక్ష విజయవంతం
- 150 నుంచి 500 కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించే సత్తా
- డీఆర్డీవో శాస్త్రవేత్తలను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్
- త్వరలోనే సైన్యంలో చేరనున్న ప్రళయ్ క్షిపణులు



వివరాలు 7లో..



## 2025లో ఏసీబీ దూకుడు
## 199 కేసులు, 273 మంది అరెస్ట్

- 2025లో తెలంగాణ ఏసీబీ 199 అవినీతి కేసులు నమోదు
- మొత్తం 273 మంది అరెస్ట్, వీరిలో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులు
- అక్రమాస్తుల కేసుల్లో రూ. 96.13 కోట్ల విలువైన ఆస్తుల గుర్తింపు
- ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత వ్యవస్థను ప్రారంభించిన ఏసీబీ
- ఏడాది మొత్తం మీద 157 ట్రాప్ కేసులు నమోదు

వివరాలు 7లో..

## ఏపీలో ముందస్తు పింఛన్ల పండగ..

### శ్రీకాకుళంలో 9 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల బకాయిలు అందజేత

- నూతన సంవత్సరం సందర్భంగా ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 63.12 లక్షల మందికి రూ.2,743 కోట్లు విడుదల
- శ్రీకాకుళం జిల్లాలో 9 మందికి రూ.18 లక్షల బకాయిలు అందజేసిన మంత్రి అచ్చెన్న
- పింఛనుదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో నూతన సంవత్సర కానుకగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఇవాళ పండుగ వాతావరణంలో జరిగింది. సాధారణంగా ప్రతినెలా ఒకటో తేదీన జరిగే ఈ కార్యక్రమం.. రేపు (జనవరి 1వ తేదీ) సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం నుంచే వాలంటీర్లు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నగదు పంపిణీ చేయగా, మధ్యాహ్నం 12 గంటల సమయానికి రికార్డు స్థాయిలో 87 శాతం పంపిణీ పూర్తయింది. ఈ నెలలో మొత్తం 63.12 లక్షల మంది లబ్ధిదారుల



వివరాలు 7లో..

## ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ విస్తరించండి

- ఉక్రెయిన్‌పై కీలక నిర్ణయం తీసుకున్న పుతిన్
- భద్రతా బఫర్ జోన్ విస్తరించే దిశగా ఆదేశాలుమ
- ముందుకు సాగుతున్న రష్యా బలగాలు

**పెన్ పవర్ డెస్క్:**కొన్ని రోజులుగా ఉక్రెయిన్‌పై భారీ దాడులు చేస్తున్న రష్యా... తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉక్రెయిన్ కు చెందిన మరింత భూభాగాన్ని ఆక్రమించుకునే దిశగా అడుగులు వేస్తోంది.



వివరాలు 7లో..

# ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన చిల్లకూరు పి ఎ సి ఎస్ చైర్మన్–కేవీ. నాయుడు

పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 31 సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు పెళ్లకూరు మండల పరిధిలోని రావులపాడు గ్రామంలో బుధవారం చిల్లకూరు వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కొచ్చర్ల.వెంకటరమణ నాయుడు, సెక్రెటరీ జయకృష్ణ కలసి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడారు.కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు అవ్వ తాతలకు ఆర్థిక భరోసా ఇస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం నింపాలన్న లక్ష్యంతో నేడు సామాజిక పెన్షన్లను పంపిణీ చేస్తుందని తెలిపారు.



పెన్ పవర్
తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు
రాయలసీమ
వై.ఎస్. ఆర్. కడప । కర్నూలు । అనంతపురం
అన్నమయ్య జిల్లా । నంద్యాల । సత్యసాయి జిల్లా

# ప్రజా ప్రయోజనాలకు భంగం కల్గకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించండి






బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 31. బుచ్చిరెడ్డిపాళెం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందేలా ఉండాలి. పట్టణ విస్తరణను దృష్టిలో పెట్టుకొని భవిషత్ అవసరాలకు అనుగుణంగా ఉండేలా వుండాలి. అన్ని వర్గాల వారిని సమన్వయం చేసుకొని మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని నుడా అధికారులకు సూచన. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ప్రస్తుత అవసరాలకు మాత్రమే కాకుండా, రానున్న 20 - 30 సంవత్సరాలలో జనాభా పెరుగుదల, పట్టణ విస్తరణను దృష్టిలో మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నుడా అధికారులకు సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణాన్నిప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేసేందుకై స్థానిక కెవిఆర్ కళ్యాణ మండపంలో నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) మరియు బుచ్చి మున్సిపల్ అధికారులు నిర్వహించిన అభిప్రాయ సేకరణలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలకు భంగం కల్గకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని ప్రణాళి కాబద్ధంగా అభివృద్ధి చెందేలా మాస్టర్ ప్లాన్ వుండాలనన్నారు. పెరుగుతున్న జనాభా పట్టణ విస్తరణను దృష్టిలో పెట్టుకొని భవిషత్ అవసరాలకు అనుగుణంగా ఉండేలా వుండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అధికారులకు సూచించారు. అన్ని వర్గాల వారిని సమన్వయం చేసుకొని మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని ఆమె అధికారులను కోరారు. తాగునీటి సరఫరా, అండర్గ్రౌండ్ డ్రైనేజ్, వ్యర్థాల నిర్వహణపై దీర్ఘకాలిక దృష్టితో ప్రణాళిక ఉండాలన్నారు. భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కనెక్టివిటీ, బైపాస్ రోడ్లు, జంక్షన్ ఇంప్రూవ్మెంట్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పట్టణంలో పార్కులు గ్రీన్ బెల్ట్స్ ఓపెన్ స్పేస్ లకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని పర్యావరణ సమతుల్యతను కాపాడుకుంటూనే అభివృద్ధి జరగాలని సూచించారు పాఠశాలలు ఆస్పత్రులు మార్కెట్లు ప్రభుత్వ కార్యాలకు ఇతర ప్రజా సదుపాయాలకు భవిష్యత్తు అవసరాలు దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా స్థలాలు కేటాయించని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చైర్ పర్సన్ సుప్రజా మురళి కమిషనర్ టి బాలకృష్ణ మున్సిపల్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు మరియు నుడా అధికారులు పాల్గొన్నారు

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా జియో ట్యాగ్ (చైల్డ్ ట్యాగ్) విధానం ద్వారా తప్పిపోయిన దంపతులను ఒకటి చేర్చిన పోలీసులు

.తిరుపతి/ పెన్ పవర్/ డిసెంబర్ 31వైకుంఠ ఏకాదశి పర్వదినాల సందర్భంగా తిరుమలలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు జియో ట్యాగ్ (చైల్డ్ ట్యాగ్ మరియు తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను సురక్షితంగా గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించే) విధానాన్ని అమలు చేయడం జరిగింది.ఈ భద్రతా చర్యల ఫలితంగా, యానం (కాకినాడ జిల్లా) కు చెందిన వెంకట నాగరత్న ఏ మణి, భర్త కే. సుబ్రమణ్యం వారు తిరుపతిలో శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనం అనంతరం, తమ లగేజ్ మరియు మొబైల్ ఫోన్లను అక్కడి లాకర్లో డిపాజిట్ చేసి తిరుమలకు బయలుదేరారు.ఈ క్రమంలో, అలిపిరి చెకింగ్ పాయింట్ వద్ద బస్సు దిగిన అనంతరం, ఒకరికి ఒకరు తెలియకుండా వేర్వేరు బస్సులు ఎక్కడం వల్ల, భార్యాభర్తలు విడిపోయి తిరుమలకు చేరుకున్నారు. వారి వద్ద ఎటువంటి మొబైల్ ఫోన్లు లేకపోవడంతో ఇద్దరూ భయాందోళనకు గురయ్యారు.ఈ పరిస్థితిలో, నాగరత్నమ్మ గారు అఖిలాండం సమీపంలోని బ్రాడ్కాస్టింగ్ సెంటర్ వద్ద ఉన్న చైల్డ్ ట్యాగ్ పోలీస్ సిబ్బందిని సంప్రదించగా, వారు వెంటనే స్పందించి. నాగరత్నమ్మ గారి కాకినాడలో నివసిస్తున్న కుమారుడిని సంప్రదించి, ఆయన ద్వారా తండ్రి సుబ్రమణ్యం గారు ఫోన్ చేసిన వెంటనే సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.కొంతసేపటికి కుమారుడు, తన తండ్రి నుంచి ఫోన్ వచ్చిందని తెలియజేయగా, ఆ ఫోన్ నంబర్ ఆధారంగా సుబ్రమణ్యం గారి ఆచూకీని గుర్తించి, తప్పిపోయిన భార్య భర్తలను సురక్షితంగా కలపడం జరిగింది.ఈ



సందర్భంగా జియో ట్యాగ్ (చైల్డ్ ట్యాగ్) విధానం తిరుమలలో భక్తుల భద్రతకు ఎంతగానో ఉపయోగపడుతోందని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ పేర్కొంది.చైల్డ్ ట్యాగ్ టీమ్ సభ్యులు శ్రీ జె. శ్రీనివాస్ సీఐ, శ్రీమతి కె. బి. చందన ప్రియ ఎస్ఐ, తేజోవతి, సుకన్య, దుర్గ చైల్డ్ ట్యాగ్ మహిళా సిబ్బంది ఉన్నారు.

# పించను పంపిణీ - ఒక సామాజిక బాధ్యత!

## -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,డిసెంబర్, 31 :
వృద్ధాప్యం, అనారోగ్యం, వైకల్యం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు భద్రత కల్పించడం కోసం ఉద్దేశించిన పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ,అనేది ఒక సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ భావించాలని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వ రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, పిలుపు మేరకు ఈరోజు స్థానిక 18 వ వార్డు పరిధిలోని పూసల వీధి నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకుంటున్న లక్షలాది మంది లబ్ధిదారులకు ఒక రోజు ముందుగానే పింఛను సొమ్ము అందిస్తున్న చంద్రబాబు మరియు వారి ప్రభుత్వానికి పింఛను లబ్ధిదారులు ధన్యవాదాలు తెలుపుకున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.50 వేల కోట్లకుపైగా పింఛన్లపై ఖర్చు పెట్టిందని, డిసెంబర్ నెలకు గాను 63.12 లక్షల మందికి పింఛను ఇచ్చేందుకు రూ.2743 కోట్లు విడుదల చేసి, 1వ తేదీన పింఛను ఇవ్వాల్సి ఉన్నప్పటికీ... కొత్త ఏడాది సందర్భంగా ఒక రోజు ముందే 31వ తేదీనే లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పింఛన్ తీసుకునే ఏర్పాట్లు చంద్రబాబు నాయకత్వంలోని



ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే పింఛను పంపిణీ కార్యక్రమం మాకు అత్యంత సంతృప్తిని కలిగించే సంక్షేమ కార్యక్రమం అని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిడా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పురపాలక 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా,మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు సయ్యద్ చాంద్ బాషా, 52 వ బూత్ కన్వీనర్ గాజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.



# కాణిపాకం దేవస్థానం చైర్మన్ను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 31,చిత్తూరు జిల్లాకే తలమానికంగా నిలిచిన ప్రసిద్ధ కాణిపాకం స్వయంభువు శ్రీవరసిద్ధి గణపతి దేవాలయం పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కె.రాజన్న మరియు టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయం బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో బాటు ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని,ఆ వరసిద్ధి గణపతిని కోరినట్లు తెలిపారు.అనంతరం కాణిపాకం దేవాలయ పరిపాలనా భవనం నందు ఆలయ చైర్మన్ మణినాయుడు ను మర్యాద పూర్వకంగా కలిసి,దుశ్శాలువ కప్పి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇందులో ఆయన వెంట మండల టీడీపీ నాయకులు సతీష్ నాయుడు,రెడ్డి శేఖర్,ప్రభాకర్,బాలాజీ తదితరులు ఉన్నారు.



# కూడళ్ళు, రోడ్ల మధ్యలో పచ్చదనం పెంచేలా చర్యలు చేపట్టండి. -కమిషనర్ ఎన్.మౌర్య, ఐఏఎస్.

తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 31నగరంలో ప్రధాన రోడ్లలోని డివైడర్లలో, కూడళ్ళలో పచ్చదనం పెంచేలా చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని వెంగమాంబ కూడలి, వెస్ట్ చర్చి రోడ్డు, బాలాజీ కాలనీ, ఎస్.వి.నగర్, తదితర ప్రాంతాల్లో డివైడర్లను, కూడళ్ళను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని డివైడర్ల మధ్యలో పలు రకాల పూల మొక్కలు నాటి సుందరంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కూడళ్ళలో కూడా పచ్చిక పెంచి మొక్కలు పెంచాలని తెలిపారు. డివైడర్లు, కూడళ్ళ మధ్య ఉన్న మొక్కలు పాడు కాకుండా ఇనుప గ్రిల్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రహరీ గోడలకు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పెయింటింగ్ చేయించేలా చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు మధు, మహేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, అంబేద్కర్ పూలే ఫౌండేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు పరసారత్నం, ప్రజలు తదితరులు ఉన్నారు.

# అందరి సహకారంతో నగరాభివృద్ధి

నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 31.
మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ పి. నారాయణ, రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల సారథ్యంలో, అన్ని డివిజన్ల కార్పొరేటర్ల సహకారంతో, నెల్లూరు నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారుల పర్యవేక్షణలో నగరాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని కార్పొరేషన్ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నగర పాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. మేయర్ రూప్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నగర పాలక సంస్థ అన్ని డివిజనుల కౌన్సిల్ సభ్యుల సమక్షంలో



118 మెయిన్ అజెండా, 53 సప్లిమెంటరీ అజెండా, 16 టేబుల్ అజెండాలుగా మొత్తం ప్రవేశపెట్టిన 187 తీర్మానాలను అజెండాగా ప్రకటించగా, అన్ని తీర్మానాలను కౌన్సిల్ ఆమోదించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అజెండాలోని అన్ని అంశాలు నగరాభివృద్ధి ధ్యేయంగా రూపొందించబడినవని, నూతన పారిశుధ్య వాహనాల కొనుగోలు, ఉద్యోగస్తుల ప్రమోషన్లు తదితర అంశాలను కూడా అజెండాలో పొందుపరిచామని తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో ఎలాంటి వాగ్వాదాలు, గొడవలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకుని, ప్రతి ఒక్క కార్పొరేటర్ తన డివిజన్ కు సంబంధించిన సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చేలా ప్రణాళిక బద్ధంగా సభను నిర్వహించామని మేయర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి లోకేష్ ల ఉన్నత ఆలోచనలతో నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని మేయర్ తెలియజేశారు. కార్పొరేషన్ కమిషనర్, అన్ని విభాగాల అధికారులు, ఉన్నత అధికారులు పాల్గొన్నారు

# ఆదర్శవంతంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ

## - ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, పెన్ పవర్, డిసెంబర్ 31 రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆదర్శవంతంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం సూళ్లూరుపేట మండలంలోని కె సి ఎన్ గుంట గ్రామంలో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫంక్షలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదర్శవంతంగా పింఛన్ల పంపిణీ వ్యవస్థను అమలు చేస్తోందని తెలియజేశారు. పెన్షన్ దారుల అర్హతను బట్టి రూ.4,000 నుండి రూ.15,000 వరకు పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయల పెంపు కోసం ఐదేళ్లు నిరీక్షించాల్సి వచ్చిందన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకంతోనే పింఛన్లు పెంచి మాట



నిలబెట్టుకుందని తెలిపారు.సూళ్లూరుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి నెలా సుమారు రూ.17 కోట్ల మేర పింఛన్ల పంపిణీ జరుగుతోందని వెల్లడించారు. పింఛన్లతో పాటు తల్లికి వందనం, స్త్రీశక్తి,దీపం పథకం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని తెలిపారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# 2030 నాటికి బాల్య వివాహ రహిత తిరుపతి జిల్లాను నిర్మిద్దాం

## -:ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ





శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్, 31 :ప్రగతి సంస్థ, మహిళా శిశు సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ లెవెల్ మల్టీస్టేక్ హోల్డర్ కన్వర్జెన్సీ సమావేశం ఎంపీడీఓ కార్యాలయం రేణిగుంటలో నిర్వహించడం జరిగింది. జిల్లాలో పిల్లల హక్కులు, భద్రత మరియు సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈప్రాజెక్టు స్థాయి కన్వర్జెన్సీ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సమావేశంలో బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల విద్య హక్కు, ఆరోగ్యం, పోషణ, బాలలపై హింస నివారణ, కేసుల గుర్తింపు, రిఫరల్ మరియు ఫాలో-అప్ వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బాల్య వివాహాలను, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి అన్ని విభాగాలు కలిసికట్టుగా పని చేయాలి. గ్రామంలో జరిగే ప్రతి పెళ్లిని రిజిస్ట్రేషన్ చేయించినట్లయితే బాల్యవివాహాలను గుర్తించి అరికట్టడానికి అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యంగా ఎస్టీ గ్రామాలలో టీనేజ్ ప్రెగ్నెన్సీ అనేది పెద్ద సమస్యగా మారుతోంది. పిల్లల రక్షణ అనేది ఒక్క శాఖ బాధ్యత కాదని, సంభంత శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే సమగ్ర రక్షణ సాధ్యమవుతుందని వక్తలు స్పష్టం చేశారు. ఎంపీడీవో రవిచంద్ర గారు మాట్లాడుతూ బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ పథకాల అమలులో ఎదురవుతున్న సవాళ్లు, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు మరియు వాటికి పరిష్కార మార్గాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సిడిపివో కృష్ణవేణి మాట్లాడుతూ బాల్య వివాహాల నిలుపుదలలో గ్రామస్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలు ముఖ్య పాత్ర పోషిస్తారు. సీఎంపీవో లలో వారు ముఖ్య పాత్రధారులు అన్నారు. గతంలో వారు ఎదుర్కొన్న బాల్య వివాహాల కేస్ స్టోరీల గురించి వివరించారు. ఈ సమావేశంలో ఐ సి పి ఎస్ సిబ్బంది,హెల్త్ సూపర్వైజర్,పోలీసు సిబ్బంది, ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు, రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి లోని అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్స్, ప్రగతి సంస్థ సిబ్బంది జయలక్ష్మి, శిరీష, నారాయణ, సుభాష్, చంద్రశేఖర్ సురేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇస్కాన్ సంకీర్తన పాదయాత్రకు స్వాగతం పలికిన శ్రీకాళహస్తి ఇస్కాన్ భక్త బృందం





శ్రీకాళహస్తి, పెన్ పవర్, డిసెంబర్, 31 :ఇస్కాన్ ఆధ్వర్యంలో అఖిల భారత దేశ పాదయాత్ర రథం భారతదేశంలోని పవిత్ర పుణ్య ప్రదేశాలను చూడుతు గుజరాత్ లోని ద్వారకా ధామం నుండి ప్రారంభమైన ఇస్కాన్ భక్త ప్రభూపాద సంకీర్తన పాదయాత్ర ఈరోజు శ్రీకాళహస్తి పట్నంకు చేరుకునది. హరే కృష్ణ హరే రామ నామాలను ప్రచారం చేయడం, ప్రజల్లో నామ సంకీర్తన పట్ల అవగాహన పెంచడం పాదయాత్ర లక్ష్యాలు. పాదయాత్ర వెంట వచ్చిన సుందర రథంలో బలరామకృష్ణుని విగ్రహాలతో పాటు ఇస్కాన్ వ్యవస్థాపకులు ప్రభుపాద మైనపు విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీకాళహస్తి పట్టణలో ప్రవేశించినప్పుడు శ్రీకాళహస్తి ఇస్కాన్ ఇంచార్జ్ తులసీరామ్ మరియు వారి భక్త బృందం వీరికి ఘన స్వాగతం పలికింది. ఇందులో భాగంగా జరిగిన నగర సంకీర్తన, హారతులు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ యాత్ర మొదట 1984 నుంచి ప్రారంభమైంది. భారతదేశమంతా సుమారు 6 సార్లు వార్త పూర్తి చేసి ఏడో సారి మరల శ్రీకాళహస్తి మీదుగా వెళ్ళింది. గతంలో 2015లో వీరి యాత్రలో భాగంగా శ్రీకాళహస్తి మీదగా వెళ్ళింది. ప్రతిరోజు మన భగవంతుని నామం పలకడం వల్ల మనలోనే సాత్విక గుణాలు చైతన్యం అవుతాయని.. ఈ సందర్భంగా పాదయాత్ర బాధ్యులు, కార్యక్రమం ఇంచార్జ్ భద్రబలరాం మరియు ఆచార్యులు పేర్కొన్నారు. హరే రామ హరే కృష్ణ నామాలు భారతీయులందరికీ చిరపరిచితమేనన్నారు,వీటిని నిత్యం పలుకుతుండడం వల్ల మనలో అద్భుత సానుకూల శక్తి ఏర్పడి, చేపట్టిన ప్రతి పని విజయం సిద్ధమవు సిద్ధమవుతుందని తెలిపారు. కేవలం నామం ద్వారానే భగవంతుని పొందడంతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవచ్చు అని వివరించారు.

# ప్రతి వాకర్‌కి హెల్త్ కార్డు

## - వాకర్స్ అసోసియేషన్ ల ఐక్యతకు కృషి - మీడియా కోఆర్డినేటర్ నియామకం

## - ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు అభినందన సభలో వెల్లడి

తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 31 : మూడు జోన్లలోని 1800 వాకర్స్ అసోసియేషన్ ల సభ్యులకు ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డు అందించి వారి ఆరోగ్య రక్షణ కోసం 15 నుంచి 20% రాయితీతో ఎం ఓ యు చేసుకున్న అత్యాధునిక కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టం ఉన్నట్లు ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి రాజు వెల్లడించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుపతిలో వినాయక సాగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ రవిరాజు, వాకర్స్ ఇంటర్నేషనల్ సెక్రటరీ కోనేటిరవిరాజు, ట్రేసురర్ మునికృష్ణ యాదవ్ లకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా 40 ఏళ్ల క్రితం పదిమంది సభ్యులతో ఏర్పాటైన వాకర్స్ అసోసియేషన్ నేడు లక్షలాది మంది సభ్యులతో,1800 అసోసియేషన్లతో,ఏడు కోట్ల స్థిర నిధితో అంతర్జాతీయ స్థాయిలో ఎదుగుతుందన్నారు. 90 శాతం పైగా ప్రభుత్వ ఆరోగ్యశ్రీ కార్డులు లేని వృద్ధాప్యంలో ఉన్న వాకర్ సభ్యులకు హెల్త్ కార్డులు అందించి వైద్య సేవలు పొందే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని డివిజన్లోని వాకర్స్ అసోసియేషన్ ల ఐక్యతకు కృషి చేయనున్నట్లు తెలిపారు. బాగా వెనుకబడిన గ్రామాలను దత్తత తీసుకుని విద్య వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు మౌలిక వసతులు కల్పించే దిశగా వాకర్స్ అసోసియేషన్ లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. లైన్స్ క్లబ్ చాంబర్ ఆఫ్ కామర్స్ తదితర సంస్థలకు ధీటుగా అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. మీడియా కోఆర్డినేటర్ గా సీనియర్ జర్నలిస్ట్ సుకుమార్ ను నియమించారు. తిరుపతిలో ఏడాది తర్వాత భారీ స్థాయిలో కాన్వకేషన్ సభను 302 జిల్లా గవర్నర్ రామచంద్రారెడ్డి, కన్వెన్షన్ చైర్మన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరిలో గవర్నర్ రామచంద్రారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం కర్నూలులో నిర్వహించనున్నట్లు తెలిపారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో తమ వంతు కృషి శక్తి వంచన లేకుండా చేస్తామన్నారు. అనంతరం డాక్టర్ రవి రాజు రామచంద్రారెడ్డి ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ కోనేటి రవి రాజు ముని కృష్ణ యాదవ్ గురుస్వామి కృష్ణంరాజు బాబు నాయుడు కొండారెడ్డి డాక్టర్ శ్రీహరి నాయుడు మీడియా కోఆర్డినేటర్ సుకుమార్ లను క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సుబ్రమణ్య రాజు చంద్రలు మెమెంటో అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.




# కార్యాచరణ ప్రణాళికను అమలు చేయండి



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 31.గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ లో భాగంగా ప్రతి ఉపాధ్యాయుడు 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని సమగ్ర శిక్ష ఏ ఎం ఓ జి సుధీర్ బాబు అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని పాఠశాలలను బుధవారం సందర్శించి ఎఫ్ ఎల్ ఎన్ అమలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 1 నుండి 5వ తరగతి వరకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. స్ట్రీమ్ గ్రూపులో ఉన్న పిల్లలను స్కై గ్రూపులోకి తీసుకురావాలన్నారు. జాదూ పితారా కిట్ ఉపయోగించాలన్నారు. ఫోర్ కార్నర్స్ ఏర్పాటు చేసి బోధన చేయాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట డిఆర్పిలు గండికోట సుధీర్ కుమార్, పి.వి.కే ప్రసాద్ రావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# పింఛన్దారులకు పింఛన్ పంపిణీ

## - చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 31.వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని నాలుగో వార్డు కృష్ణ హాల్ దగ్గర పింఛన్దారులకు పింఛన్ పంపిణీ చేసిన బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్మన్ శ మోర్ల సుప్రజ మురళి . ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ బుచ్చిరెడ్డి పాళెం 4 వ వార్డ్ కృష్ణ హాల్ దగ్గర ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని, లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందించి వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించారు. మన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆమె తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి వృద్ధులకు రూ. 4వేలు, వికలాంగులకు రూ. 6వేలు, మంచానికి పరిమితమైన వికలాంగులకు రూ. 15వేలు అందిస్తున్నామని చెప్పారు. పింఛను పొందుతున్న లబ్ధిదారుల కళ్ళలో ఆనందం చూస్తే సంతోషంగా ఉందని, భారతదేశంలో ఎక్కడా కూడా ఇంత పెద్దమొత్తం చెల్లించట్లేదని చెప్పారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీగా వున్నప్పటికీ ముఖ్యమంత్రి అపార అనుభవంతో అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఎన్నికల హామీలను అమలుచేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి గారితో పాటు వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..



# తిరుపతి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.

తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 31ఈ రోజు (31.12.2025) తేదీన, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ గారి పర్యవేక్షణలో, తిరుపతి పట్టణంలో రోడ్ ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతో, తిరుపతి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా, తాగి వాహనం నడిపిన 43 మంది వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, అలాగే ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన 9 మందిపై కేసులు నమోదు చేయడం జరిగింది. వాహన తనిఖీలలో పట్టుబడిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి, గౌరవ 3వ అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, తిరుపతి, శ్రీమతి సంధ్యారాణి గారు, కోర్టులో హాజరుపరిచిన 43 మందికి శిక్ష విధించడం జరిగింది. అదేవిధంగా, ట్రాఫిక్ అంతరాయం కలిగించిన 9 మందికి ఒక్కొక్కరికి రూ. 500/- చొప్పున జరిమానా విధించడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 43 మందికి ఒక్కొక్కరికి రూ. 10,000/- చొప్పున మొత్తం రూ. 4,30,000/- జరిమానా, అలాగే ట్రాఫిక్ అంతరాయం కలిగించిన 9 మందికి మొత్తం రూ. 4,500/- జరిమానా విధించబడినది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ తరపున, వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు.







# చైల్డ్ ట్యాగ్ విధానం ద్వారా తప్పిపోయిన బాలిక గుర్తింపు

తిరుపతి/పెన్ పవర్/ డిసెంబర్ 31:- జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, తిరుమలలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న చైల్డ్ ట్యాగ్ భద్రతా చర్యల్లో భాగంగా, ఈ రోజు తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చిన నరసరావుపేట పట్టణం, పల్నాడు రోడ్, అరండల్ పేట 1వ లైన్ నివాసి ఉమా గారి కుమార్తె ప్రజ్ఞ (గ్రాతీఘ్రస్త్రఘ్రు), వయస్సు 5 సంవత్సరాలు, సురక్షితంగా గుర్తించబడింది. లేపాక్షి సర్కిల్ వద్ద చైల్డ్ ట్యాగ్ టీమ్ బాలికకు చైల్డ్ ట్యాగ్‌ను అమర్చింది. దర్శనం అనంతరం నడనీరంజనం ప్రాంతం సమీపంలో ఆడుకుంటున్న సమయంలో బాలిక తన తల్లిదండ్రుల నుంచి దారి తప్పింది. వెంటనే అప్రమత్తమైన చైల్డ్ ట్యాగ్ టీమ్ సిబ్బంది, ట్యాగ్ ద్వారా బాలిక వివరాలను గుర్తించి, ఫోన్ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తదనంతరం బాలికను ఆమె తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ తరపున, తిరుమలకు వచ్చే భక్తులు తమ పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని చైల్డ్ ట్యాగ్ విధానాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# అటల్ స్మృతి సదస్సులో... డాక్టర్ చంద్రప్ప




శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,డిసెంబర్,31 :మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి అటల్ స్మృతి సదస్సు ను తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ స్థాయి సమావేశం ఓ ప్రైవేట్ కళాశాల నందు నిర్వహించినారు, ఈ కార్యక్రమం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మునికృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మునిసుబ్రమణ్యం బిజెపి సీనియర్ నాయకులు మోహన్ బాబుగారు పాల్గొన్నారు. ఈ అటల్ స్మృతి సదస్సుకు ముఖ్య ఉపన్యాసకులుగా తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప పాల్గొన్నారు. ఈ సదస్సులో ప్రధాన అంశాలుగా అటల్ బిహారీ వ్యక్తిత్వం మరియు సైదాంతిక ప్రయాణం, దేశ నిర్మాణంలో అటల్ బిహారి పాత్ర మరియు అటల్ జి యొక్క సుపరిపాలన మరియు నరేంద్ర మోడీ జీ యొక్క వికసిత్ భారత్ సంకల్పం అంశాలపై మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంక భూపాలపురంలో ఎన్టీఆర్ భరోసా ముందస్తు పింఛన్లను టిడిపి నాయకులు

వలేటివారిపాలెం మండలంలో అంక భూపాల పురంపేదల పాలిట వరంగా మారిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కార్యక్రమం కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరు నాగేశ్వరావు ఆదేశాల మేరకు పాల్గొన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మోహన్ కుమార్ గంగాడి రవి పెగడ మల్లికార్జున మీసాల మల్లికార్జున సచివాలయ సిబ్బంది అల్లా బాషా యువ నాయకులు పెగడ మోహన్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ఒకే తాటి పైన నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు



# నూతన సంవత్సరం2026 సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు.

## :- తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్.,

తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 31నూతన సంవత్సరం 2026ను జిల్లా ప్రజలందరూ బాధ్యతాయుతంగా, శాంతియుతంగా జరుపుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ గారు పిలుపునిచ్చారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కొన్ని ఆంక్షలు మరియు భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ముఖ్య ఆంక్షలు,చర్యలు:జిల్లా వ్యాప్తంగా నిర్ణీత సమయానికి హోటళ్లు, మద్యం దుకాణాలు, బార్లు, ఇతర వాణిజ్య సంస్థలు మూసివేయబడతాయి.జిల్లా వ్యాప్తంగా ముఖ్య పట్టణాలు, ప్రధాన రహదారులపై ప్రత్యేక పోలీస్ బృందాలతో విస్తృత తనిఖీలు నిర్వహించబడతాయి.డిసెంబర్ 31 రాత్రి మరియు జనవరి 1 తేదీల్లో జిల్లా అంతటా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా డీజేలు, లౌడ్‌స్పీకర్ల వినియోగం, శబ్ద కాలుష్యం, అశ్లీల నృత్యాలు పూర్తిగా నిషేధించబడ్డాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయబడతాయి.బహిరంగ ప్రదేశాల్లో కేక్ కటింగ్, డాన్సులు, పార్టీలు, రంగులు పూయడం, టపాకాయలు కాల్చడం పూర్తిగా నిషేధించబడింది.బైక్ రేసింగ్, అధిక వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం లేదా వారు నడపడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయబడుతుంది.ప్రైవేట్ ప్రదేశాల్లో జరిగే కార్యక్రమాలకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరి.డిసెంబర్ 31 రాత్రి 9:00 గంటల నుండి జనవరి 1 ఉదయం 4:00 గంటల వరకు తిరుపతి నగరంలోని గరుడ వారధిపై వాహనాల అనుమతి నిరాకరించబడింది.జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయబడింది.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.యువత తొందరపాటు చర్యలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కొని తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి పండుగలా ఉండాలి కానీ విషాదానికి దారి తీయకూడదు అని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి, నూతన సంవత్సరం2026ను శాంతియుతంగా, సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ ఆకాంక్షించారు.



# చిలకలూరిపేటలో కోర్టు భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 31 :చిలకలూరిపేట : పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా బుధవారం చిలకలూరిపేటలో కోర్టు భవన నిర్మాణం కోసం ప్రతిపాదించిన స్థలాన్నిమంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులతో స్థల వివరాలు, భవిష్యత్ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. చిలకలూరిపేట పట్టణ పరిధిలో కోర్టు భవన నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని గుర్తించే ప్రయత్నంలో భాగంగా కలెక్టర్ అక్కడికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించారు.కోర్టు కార్యకలాపాలకు అవసరమైన భవనం విస్తీర్ణం, రహదారి అనుసంధానం, ప్రజలకు రాకపోక సౌలభ్యం వంటి అంశాలపై ఆమె అధికారులతో చర్చించారు.కోర్టు స్థాపనకుసంబంధించి భూమి లభ్యత, రాజాస్వ, మున్సిపల్ పరిమితులు వంటి పరిపాలనా అంశాలపైకార్యాచరణ ప్రణాళికను వారు సమీక్షించినట్లు తెలుస్తోంది.కోర్టు భవనం అవసరంపై చర్చస్థానిక ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ కావాలన్న లక్ష్యంతో చిలకలూరిపేటలో శాశ్వత కోర్టు భవనం నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు అధికారులు సంకేతాలుఇస్తున్నారు.ప్రతిపాదిత స్థలంపై సాంకేతిక నివేదికలు,న్యాయశాఖ సూచనలు అందిన తరువాత తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలుచర్చించుకున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, చిలకలూరిపేట తాసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్,మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు, సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు



# చిలకలూరిపేట సచివాలయాలకు నూతన ప్రింటర్ల పంపిణీ

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 31 :చిలకలూరిపేట : స్థానిక పురపాలక సంఘ పరిధిలోని సచివాలయాలకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ప్రింటర్లను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు బుధవారం పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జీఎస్డబ్ల్యూఎస్ విభాగం అధికారులు ఈ ప్రింటర్లను మున్సిపల్ కార్యాలయానికి పంపించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, అధికారులు సూచించిన ఆయా సచివాలయాల అడ్మిన్ సెక్రెటరీలకు ఈ యంత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ . షేక్ అబ్దుల్ రహీం, రెవిన్యూ ఆఫీసర్ పొత్తూరి సుబ్బారావు, మున్సిపల్ మేనేజర్ మొహిద్దీన్, మున్సిపల్ ఉద్యోగులు రమేష్, అమిత్ తదితరులు పాల్గొన్నారు. కొత్త ప్రింటర్ల రాకతో సచివాలయాల్లో ప్రజలకు అందించే సేవలు మరింత వేగవంతం అవుతాయని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.






# అటల్ స్మృతి సమ్మేళన్ కార్యక్రమం

కోవూరు పెన్ పవర్ డిసెంబర్ 31. ఈరోజు కోవూరు నియోజకవర్గంలోని కోవూరు పట్టణంలో గల శ్రీ యారబాక కృష్ణారెడ్డి & కౌసల్యమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అటల్ శృతి సమ్మేళన కార్యక్రమం కోవూరు మండల అధ్యక్షులు పోలిశెట్టి వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గౌరవనీయులు కర్నాటి ఆంజనేయ రెడ్డి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ్ కార్యకారిణి మాన్యశ్రీ సుభాష్ పాల్గొని అటల్ బీహార్ వాజ్ పేయి యొక్క శత జయంతి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్నటువంటి అటల్ స్మృతి సమ్మేళన్ లోఅటల్ జి యొక్క జీవిత చరిత్ర గురించి, ఆయన భారత ప్రధానమంత్రిగా భారతదేశానికి చేసిన సేవలు గురించి వివరించినారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీకిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చేవూరు వినయ్ నారాయణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి శ్రీమతి ఆలూరు నాగవేణి, బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ కుమార్, బుచ్చిరెడ్డిపాలెం రూరల్ అధ్యక్షులు సిద్ధన మనోహర్ రెడ్డి, ఇందుకూరుపేట మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి, విడవలూరు మండలాధ్యక్షులు కోటారెడ్డి, కొడవలూరు మండలం పూర్వ అధ్యక్షులు పగడాల మురళీకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి మోహన్ బాబు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పార్లపల్లి మహేష్ నాయుడు, ఎస్ సి మోర్చా ఉపాధ్యక్షులు గోళ్ళ నరసింహులు, సీనియర్ నాయకులు గాదిరాజు చక్రవర్తి, కిసాన్ మోర్చా నాయకులు మాల్యాద్రి, మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.కోటి విరాళం

తిరుపతి/ పెన్ పవర్ /డిసెంబర్ 31గుంటూరుకు చెందిన విజ్ఞాన్స్ విద్యా సంస్థల అధినేత లావు రత్తయ్య బుధవారం టీటీడీ శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.



# జిల్లా టీడీపీ ఉపాధ్యక్షురాలు మంజులమ్మకు ఘనసన్మానం

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 31,చిత్తూరు పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షురాలు మంజులమ్మను తెలుగుదేశం పార్టీ నాయకులు సన్మానించారు. పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లి గ్రామంలోని స్వగృహం వద్ద ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సాధారణ కార్యకర్త నుండి జిల్లాస్థాయిలో పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యునికి పేరుపేరునా ఆమె ధన్యవాదాలు తెలిపారు. జిల్లాస్థాయిలో పదవి రావడంతో మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి భారీ కేక్ ను కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరత్నం, సెల్వ రాజు,హేమ సుందరం,పెద్దబ్బ,గిరి, లక్ష్మీనారాయణ,మణి, వినోద్,దేవేంద్ర,సునీల్, వెంకటేష్,దయ తదితరులు పాల్గొన్నారు.




# పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహనర్యాలీ

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 31,పలమనేరు పరిరక్షణ సమితి సంస్థ అధ్యక్షుడు నరసింహులు,కార్యదర్శి నారాయణల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఎన్జీఓ హోం నుండి హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మోహన్ రెడ్డి మాట్లాడుతూ..జనవరి 1వ తేదీ నుంచి ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు తప్పనిసరిగా శిరస్త్రాణం (హెల్మెట్) ధరించాలని స్పష్టం చేశారు.హెల్మెట్ ధారణ వాహనదారుల ప్రాణ భద్రతకు అత్యంత అవసరమని తెలిపారు.ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షులు ఆనందబాబు మాట్లాడుతూ.. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపడం, లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు అప్పగించడం,రహదారి నియమాలు పాటించకపోవడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం,మద్యం సేవించి వాహనాలు నడపడం,అతి వేగం వంటి కారణాల వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రజలను అప్రమత్తం చేయాలనే ఉద్దేశంతో పలమనేరు పరిరక్షణ సమితి చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం అభినందనీయమని అన్నారు.పట్టణంలోని ప్రధాన వీధుల గుండా హెల్మెట్లు ధరించి,ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించిన అనంతరం,పి.పి.ఎస్ అధ్యక్షులు నరసింహులు ర్యాలీలో పాల్గొన్న ప్రజల చేత హెల్మెట్ ధారణ ప్రతిజ్ఞ చేయించి,తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ రెడ్డితో పాటు పోలీసు సిబ్బంది, పి.పి.ఎస్ సభ్యులు విజయకుమార్ రెడ్డి, పొన్నుడి, విజయకుమార్, రామచంద్ర, రెడ్డప్ప, శ్రీపురం సీతారామయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు




# సోమసుందర్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనిది

## - ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షులు ఆనందబాబు

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 31,పట్టణ బీసీ బాలుర సంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్గా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన సోమసుందర్ రెడ్డి సేవలు అత్యంత అభినందనీయమని పలమనేరు ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు అన్నారు. బుధవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సోమసుందర్ రెడ్డి తన సేవా కాలంలో 13 సార్లు ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం ఆయన విధుల పట్ల చూపిన చిత్తశుద్ధి,క్రమశిక్షణ, అంకితభావానికి నిదర్శనం అని పేర్కొన్నారు.హాస్టల్‌లో పిల్లల పట్ల ఆయన చూపిన ప్రేమాభిమానాలు, క్రమశిక్షణ ఫలితంగా ఎంతో మంది విద్యార్థులు నేడు ఉత్తమ స్థానాల్లో స్థిరపడటం ఆయన సమర్థవంతమైన పనితీరును ప్రతిబింబిస్తుందని అన్నారు.సంక్షేమ శాఖకు ఆయన అందించిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు నరసింహులు,కార్యదర్శి నారాయణ,పి.పి.ఎస్ సభ్యులు,ఎన్జీఓ సంఘం సభ్యులు,సంక్షేమ శాఖ అధికారులు,పలువురు ఉద్యోగులు మరియు సాయి గార్డెన్ సిటీవాసులు పాల్గొన్నారు.



# అవ్వా బయటకు రా అన్నాడు.. చైన్ లాక్కొని.. గోడదూకి పారిపోయాడు..!

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 31.బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని నాగమాంబాపురం ఎస్సీ కాలనీ ఇసుక చెన్నమ్మ అనే వృద్ధు రాలి మెడలోని దాదాపు మూడున్నర బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తి తెంచుకొని పరారయ్యాడు. పక్కా స్కెచ్ వేసి.. తెలిసిన వ్యక్తిలా బయటకు పిలిచి.. ఆమె మెడలోని బంగారు గొలుసును తెంచుకొని గోడదూకి పారిపోయినట్లు బాధితురాలు తెలిపారు. బుచ్చి సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ సంతోష్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడి కోసం గాలిస్తున్నట్లు సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు.



# కొత్త సంవత్సరం ప్రజల ఆశలు,ఆకాంక్షల్ని నిజం చేయాలి

## -: ప్రత్తిపాటిచంద్రబాబు నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం 2026లో సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే తలమానికంగా నిలవాలి

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 31 చిలకలూరిపేట: 2025 అభివృద్ధి సంక్షేమ కూటమినామ సంవత్సరంగా ప్రజలకు, రాష్ట్రానికి ఎనలేని ప్రయోజనాలు అందించింది. అలానే 2026లో కూడా చంద్రబాబు నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజాసంక్షేమం, రాష్ట్రప్రగతిలో దేశానికే తలమానికంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను. పోలవరం, అమరావతి తుదిదశ నిర్మాణంతో పాటు, ప్రపంచం మెచ్చే ప్రగతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఎదగాలని ఆశిస్తున్నాను. ఈ కొత్త సంవత్సరంలో రైతుల లోగిళ్లలో సుఖసంతోషాలు వెల్లి విరియాలని, ప్రజలందరి జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నిండాలని కోరుకుంటున్నాను. ఆర్థిక ఇబ్బందుల్ని అధిగమిస్తూ, గత పాలకుల విధ్వంసం, వ్యవస్థల విచ్ఛిన్నాన్ని సరిదిద్ది, రాష్ట్రాన్ని ప్రగతిమార్గంలో వికాసం వైపు పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా సంస్కరణలు నవ్యాంధ్రప్రదేశ్ దశదిశను సంపూర్ణంగా మారుస్తాయనే నమ్మకం ప్రజల్లో బలపడటం శుభపరిణామం. 2026 కూడా కూటమి శ్రేణులు, ఆంధ్రుల ఆశల్ని, ఆకాంక్షల్ని నిజం చేస్తుందని మనస్ఫూర్తిగా నమ్ముతూ.. తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు, నాయకులకు, నియోజకవర్గ ప్రజలకు, అభిమానులకు హృదయపూర్వక నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.



# చంద్రబాబు సంక్షేమం దేశానికే రోల్ మోడల్, పరిపాలన గొప్ప కేస్ స్టడీ

### : ప్రత్తిపాటి76 ఏళ్ల వయసులో రాష్ట్రం కోసం చంద్రబాబు పడుతున్న కష్టం ఇతర ముఖ్యమంత్రుల్ని ఆశ్చర్య పరుస్తోంది.

### వైసీపీనేతలు, సానుభూతిపరులు తప్ప కూటమిపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు.

### ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

### చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల మండలాలతో పాటు, పట్టణంలో ఉదయాన్నే పేదల ఇళ్లకు వెళ్లి, వారి సమస్యలు తెలుసుకున్న ప్రత్తిపాటి.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 31 : చిలకలూరిపేట: దార్శనిక నాయకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తోందని, పథకాల అమల్లో కూటమిప్రభుత్వం జాతీయస్థాయిలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అనుభవంతో కూడిన చంద్రబాబు పనితీరు.. వినూత్నఆలోచనలతో నిండిన పాలనా సంస్కరణలు రాజకీయ, ఆర్థిక, సామాజిక వేత్తలకే కేస్ స్టడీగా నిలుస్తున్నాయని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. బుధవారం ఆయన నియోజకవర్గంలోని పలు గ్రామాలు, వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ఎన్టీఆర్ భరోసా ఫింఛన్లు అందచేశారు. తొలుత నాదెండ్ల మండలం గణపవరం, చిరుమామిళ్ల గ్రామాల్లో జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలుతో కలిసి పింఛన్లు అందించిన ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. అనంతరం చిలకలూరిపేట మండలం పోతవరం, యడ్లపాడు మండలం జాలాది గ్రామాల్లో, పట్టణంలోని 17వ వార్డులో స్వయంగా ఇంటింటికీ వెళ్లి, లబ్ధిదారులకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు చెప్పిమరీ ప్రత్తిపాటి పింఛన్ల సొమ్ము అందించారు. చంద్రబాబు పాలనపై ప్రజల్లో పూర్తిస్థాయి సంతృప్తి..కూటమి పాలనలో ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారని.. వైసీపీ నాయకులు.. ఆపార్టీ సానుభూతిపరుల్లో తప్ప, మిగిలిన వారిలో చంద్రబాబు పాలనపై పూర్తిస్థాయి సంతృప్తి కనిపిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు రాష్ట్ర ప్రయోజనాలకోసం రాజీలేని విధంగా చేస్తున్న కృషిని ప్రజలు గమనిస్తున్నారన్న ప్రత్తిపాటి.. చంద్రబాబు నాయకత్వంలో కూటమిప్రభుత్వమే సుదీర్ఘకాలం అధికారంలో ఉండాలని బలంగా కోరుకుంటున్నారని చెప్పారు. జగన్ ఆర్థిక విధ్వంసం, పాలన వ్యవస్థల నిర్వీర్యం నుంచి కేవలం ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని గట్టెక్కించడం సామాన్య విషయం కాదన్న ప్రత్తిపాటి.. చంద్రబాబు వంటి అనుభవజ్ఞుడైన నాయకుడి వల్లే ఇది సాధ్యమైందన్నారు. 76 ఏళ్ల వయసులో ఏమాత్రం విశ్రాంతి లేకుండా చంద్రబాబు తక్కువ సమయంలో ఇవన్నీ ఎలా చేస్తున్నాడనే ఆలోచన, ఆశ్చర్యం ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులందరిలో ఉందని ప్రత్తిపాటి తెలిపారు. 18 నెలల్లో 24 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టడం.. లోకేశ్ సమర్థతకు



నిదర్శనంకేవలం 18 నెలల్లో రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడంతో పాటు..వాటి గ్రౌండింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం లోకేశ్ వంటి యువనాయకుడి సమర్థతకు నిదర్శనమని ప్రత్తిపాటి కొనియాడారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీకి కట్టుబడిన మంత్రి లోకేశ్.. అంతకంటే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చే దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారన్నారు. పొలంపై వచ్చే ఆదాయం కంటే.. పింఛన్ల లబ్ధే ఎక్కువఒక్కో కుటుంబానికి వారికుండే పొలంపై వచ్చే కౌలుసొమ్ము కంటే అధికంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రభుత్వం నుంచి క్రమంతప్పకుండా ప్రతినెలా అందుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాలతో కలిసి పేదల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించడం ఎంతో సంతృప్తిని ఇచ్చినట్టు ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# 'కార్యకర్తలతో ముఖాముఖి' ఎమ్మెల్యే గళ్ళా మాధవి..

బపెన్ పవర్, గుంటూరు డిసెంబర్,31.ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి గుంటూరు 18వ డివిజన్ ఆర్.అగ్రహారం లోని శ్రీ రాజ్యలక్ష్మీ సమేత లక్షీ నరసింహ స్వామి దేవస్థానంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూడముక్కోటి ఏకాదశి వంటి పవిత్ర పర్వదినం సందర్భంగా స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమం ద్వారా భక్తులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం "కార్యకర్తలతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖాముఖి" నిర్వహించారు. వివిధ డివిజన్ల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ తమ ప్రాంతాల్లోని సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని శ్రద్ధగా విని తక్షణ పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కార్యకర్తలే పార్టీకి బలం, పార్టీ అభివృద్ధికి మూలస్తంభాలని పేర్కొన్న ఎమ్మెల్యే, వారి సమస్యలు పరిష్కరించడమే తన ప్రధాన బాధ్యత అని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా అమలు చేసేందుకు



కార్యకర్తల సూచనలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ప్రజలతో పాటు కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి భరోసా ఇచ్చారు.

### క్రమశిక్షణతో కూడిన వేడుకలే పవన్ కళ్యాణ్ ఇచ్చే గౌరవంజనసేన

### యువ నాయకులు మండలనేని చరణ్ తేజ



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 31 :చిలకలూరిపేట : నియోజకవర్గ యువతకు, జనసైనికులకు జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి జనసైనికుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ, క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకల సమయంలో యువత రోడ్ల మీదకు వచ్చి కేక్ కటింగ్లు, మితిమీరిన వేగంతో బైక్ రైడింగ్‌లు వంటి పనులకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఉత్సాహం ముసుగులో అపశృతులకు తావివ్వకుండా, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లోనే ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. జనసైనికుల క్రమశిక్షణే పార్టీకి బలమని, బాధ్యతాయుతమైన పౌరులుగా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామని చరణ్ తేజ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అన్న క్యాంటీన్లో నాణ్యమైన, రుచికరమైన,శుభ్రమైన ఆహారం అందించాలి..

### -.జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా..

పెన్ పవర్,గుంటూరు, డిసెంబర్ 31:-ప్రజలకు అన్న క్యాంటీన్లో నాణ్యమైన, రుచికరమైన , శుభ్రమైన ఆహారం నిర్దేశిత పరిమాణంలో అందించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సూచించారు.బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలసి మిర్చి యార్డులోని అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్లో పరిసరాల శుభ్రతను, ఉదయం సరఫరా చేస్తున్న అల్పాహారంను పరిశీలించారు. రోజువారీగా అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసే వారి సంఖ్యను, నిర్వహణ, శుభ్రత పనులు తదితర వివరాలను క్యాంటీన్ మేనేజర్ ద్వారా తెలుసుకున్నారు. అల్పాహారం తీసుకుంటున్న పలువురు కార్మికులు, మిర్చి అమ్మకానికి తీసుకువచ్చిన రైతులతో, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాహనాల డ్రైవర్ లతో జిల్లా కలెక్టర్ అన్న క్యాంటీన్లో సరఫరా చేస్తున్న ఆహార నాణ్యత పై అభిప్రాయాలను తెలుసుకున్నారు, వారు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్వయంగా అల్పాహారంను భుజించి, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో నడుస్తున్న అన్నక్యాంటీన్లలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారంను అందించాలన్నారు. క్యాంటిన్లో భోజనశాల, భోజనాలు సరఫరా చేసే ప్రాంతాలు, క్యాంటీన్ ఆవరణ నిరంతరం శుభ్రపరుస్తూ ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. అన్నా క్యాంటీన్లో ఆహార సరఫరాతో పాటు, ఇతర మౌలిక సౌకర్యాల నిర్వహణను నగరపాలక సంస్థ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మిర్చి యార్డ్ సమీపంలోని సుబ్బారెడ్డి నగర్ లో జనవరి నెల ఎన్ టీ ఆర్ సామాజిక భద్రత పెన్షన్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పలువురు వృద్ధులు వితంతువులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెన్షన్ దారుల జీవన విధానం, రేషన్ సరఫరా, ఆరోగ్య పరిస్థితిని, ప్రభుత్వం నుంచి అందుతున్న వైద్య సేవలు వివరాలను తెలుసుకున్నారు. పలువురు స్థానికులు ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి రుణాల మంజూరు తదితర అంశాలపై తెలియజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా



కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం కెవిపి కాలనీలో నిర్మాణంలో ఉన్న సిమెంటు రోడ్డు ను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో రహదారుల ల నిర్మాణం పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు నిర్మాణ ప్రదేశంలో సైడ్ డ్రైన్లపై ఉన్న పైపులైన్లను పక్కకు మార్చాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, నగరపాలక సంస్థ ఎస్ఈ సుందరరామిరెడ్డి, ఎంహెచ్ఓ డా. లక్ష్మీనారాయణ, ఉపాసెల్ పిఓ సింహాచలం, సచివాలయ, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

గుడ్లూరు మండల కేంద్రమైన గుడ్లూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సాయంత్రం ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయంలో నూతన సంవత్సరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2025 వ సంవత్సరంలో జరిగిన అభివృద్ధి కంటే ఎక్కువగా 2026 లో అభివృద్ధి జరగాలని కోరారు. ఈ నూతన సంవత్సరంలో అందరూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మి లత, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, నరేష్, రవి ,ప్రసాద్, స్వప్న, అనూష, చంద్రావతి, చిన్నయ్య,గోపాల్, జూనియర్ అసిస్టెంట్ ప్రహ్లాద, సురేంద్ర, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఉదయ, అనిత, స్పందన, సర్పంచ్ పాలకీర్తి శంకర్ టిడిపి నాయకులు ఉమ్మనేని సుబ్బారావు, కొండయ్య ,పాలకీర్తి బ్రహ్మయ్య, నూతలపాటి తిరుపతి వెంకయ్య,శివ, కొక్కిలిగడ్డ సుబ్రహ్మణ్యం, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఈసీ వంశీ, టి ఏ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 31 పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమం ఇంకొల్లు మండలం ఇంకొల్లు పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగింది. అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో రూ.నాలుగు లక్షలతో దాతలు నిర్మించిన నూతన వేదికను కలెక్టర్ వినోద్ కుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కలిసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. పేదలు, నిరుపేదలను సంరక్షించడానికే పింఛన్ పథకాన్ని ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని కలెక్టర్ చెప్పారు. వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు విస్మరించరాదని సూచించారు. పింఛన్ పంపిణీ సమయంలోనైనా తల్లిదండ్రులను పరామర్శించాలన్నారు. నూతన సంవత్సరంలో జిల్లాలలో మార్పులు వచ్చాయన్నారు. బాపట్ల జిల్లా 20 మండలాలకు చేరడం, అద్దంకి నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. బ్లాక్ బార్లీ పొగాకును ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కొనుగోలు చేసిందన్నారు. మిగిలిపోయిన మరికొంత పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. గడిచిన నష్టాలను చూసిన రైతులు ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్నకు మంచి గిట్టుబాటు ధరలు ఉన్నాయన్నారు. పత్తి రైతుల సమస్యను పరిష్కరించి గుంటూరులోని పత్తి కొనుగోలు కేంద్రంలో కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేయరాదని, ప్రభుత్వం ప్రకటించిన తదుపరి సాగు చేసుకోవాలన్నారు. ఆర్ ఎస్ కేలు, రైతు సహకార సంఘాల వద్ద యూరియా అందుబాటులో ఉందన్నారు. ఏ మండలంలో రైతులకు భూములు ఉంటే ఆ మండలాల్లోనే యూరియా కొనుగోలు చేయాలని సూచించారు. మార్టూరు మండలంలో ఎం.ఎస్.ఎమ్.ఈ. పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంకొల్లు మండలంలో ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రతి నెలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్థంగా అమలు చేస్తున్నారని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. కూటమి పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. జనవరి ఒకటో



తేదీన ప్రజలంతా వేడుకల్లో ఉంటారనే ఉద్దేశంతో ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఆటోనగర్, ఫెసిలిటేట్ సెంటర్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఏటా ఎత్తిపోతల పథకం కింద తాగునీటి అవసరాల కొరకు పంచాయితీ నుంచి రూ.ఎనిమిది లక్షల నిధులను ఖర్చు చేస్తున్నారని వివరించారు. శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి చర్యలు



తీసుకోవాలని, పర్చూరు ఇంకొల్లు రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు. బ్లాక్ బర్లీ పొగాకు మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసిందని, ఇలాంటి పరిస్థితి మరోసారి రాకుండా చూడాలన్నారు. ఈ విషయాన్ని గుర్తించి రైతులు వాణిజ్య పంటలు వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, ఉప కలెక్టర్ లవన్న, మండల ప్రత్యేక అధికారి శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# దంచికొట్టిన సర్ఫరాజ్ ఖాన్.. 14 సిక్సర్లతో వీరవిహారం

- విజయ్ హజారే ట్రోఫీలో సర్ఫరాజ్ ఖాన్ 157 పరుగుల భారీ ఇన్నింగ్స్
- 56 బంతుల్లోనే సెంచరీ.. తుపాన్ ఇన్నింగ్స్‌లో 14 సిక్సర్లు, 9 ఫోర్లు
- తమ్ముడు ముషీర్ ఖాన్‌తో కలిసి కీలక భాగస్వామ్యం
- బౌలింగ్‌లో నిరాశపరిచిన అర్జున్ టెండూల్కర్



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవాళీ క్రికెట్ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. 2025 సంవత్సరం చివరి రోజైన నేడు గోవా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో సర్ఫరాజ్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో అలరించాడు. కేవలం బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడుతూ 75 బంతుల్లోనే 157 పరుగుల భారీ వ్యక్తిగత స్కోరు సాధించాడు. ముందుగా బ్యాటింగ్ చేపట్టిన ముంబై జట్టులో.. యశస్వి జైస్వాల్ (46) ఔటైన తర్వాత నాలుగో స్థానంలో సర్ఫరాజ్ క్రీజులోకి వచ్చాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన సర్ఫరాజ్ కేవలం 56 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత మరింత వేగంగా ఆడుతూ 150 పరుగుల మార్కును దాటాడు. అతని ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్సర్లు, 9 ఫోర్లు ఉండటం విశేషం. తమ్ముడు ముషీర్ ఖాన్‌తో కలిసి 10 ఓవర్లలోనే 93 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 209.33 స్ట్రైక్ రేట్‌తో సర్ఫరాజ్ చేసిన బ్యాటింగ్ విన్యాసంతో ముంబై జట్టు నిర్ణీత ఓవర్లలో 444 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.

**ముంబైపై అర్జున్ టెండూల్కర్ విఫలం**

మరోవైపు గోవా తరఫున ఆడుతున్న అర్జున్ టెండూల్కర్ తన సొంత జట్టు ముంబైపై ఆడిన తొలి మ్యాచ్‌లో నిరాశపరిచాడు. బౌలింగ్‌లో దారుణంగా విఫలమైన అర్జున్.. 7 ఓవర్లు వేసి వికెట్లేమీ తీయకుండా 62 పరుగులు సమర్పించుకున్నాడు.

# రష్యా ఆటగాడి చేతిలో ఓటమిపాలైన డి.గుకేశ్



**హైదరాబాద్ పెన్ పవర్:** చదరంగంలో మరో సంచలనం నమోదైంది. దోహా వేదికగా జరుగుతున్న ఫిడే వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత యువ గ్రాండ్‌మాస్టర్, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి.గుకేశ్‌కు ఊహించని షాక్ తగిలింది.కేవలం 12 ఏళ్ల వయసున్న రష్యా యువ సంచలనం సెర్గీ స్లోకిన్ చేతిలో గుకేశ్ ఓటమి పాలవ్వడం క్రీడాకారులను విస్మయానికి గురిచేసింది. మూడో రౌండ్‌లో జరిగిన ఈ ఉత్కంఠ పోరులో చివరి నిమిషంలో చేసిన ఒకే ఒక్క తప్పిదం అతని కొంపముంచింది.నల్ల పావులతో ఆడుతున్న గుకేశ్‌కు గేమ్ 70వ ఎత్తు వద్ద తీవ్రమైన సమయ ఒత్తిడి ఏర్పడింది. చేతిలో కేవలం 8 సెకన్ల సమయం మాత్రమే ఉంది. ఈ దశలో ప్రత్యర్థి స్లోకిన్ డ్రా చేసుకునే ఉద్దేశంతో రూక్ ఎక్స్ఛేంజ్ (ఏనుగుల మార్పిడి) ఆఫర్ చేశాడు. సాధారణంగా అది డ్రా అయ్యే గేమ్.

కానీ, దూకుడుగా ఆడుతూ ఎప్పుడూ గెలుపునే కోరుకునే గుకేశ్, ఆ డ్రా ఆఫర్‌ను తిరస్కరించి తన రూక్‌ను 'ట4' కి జరిపాడు.గెలుపు కోసం గుకేశ్ చేసిన ఈ సాహసం బెడిసికొట్టింది. ఆ తర్వాతి కొద్ది ఎత్తుల్లోనే గుకేశ్ తన బిషప్‌ను, చివరి పాన్‌ను కోల్పోవాల్సి వచ్చింది. పరిస్థితి పూర్తిగా చేజారిపోవడంతో మరో పది ఎత్తుల్లోనే గుకేశ్ తన ఓటమిని అంగీకరించాడు.

# టీమ్ ఇండియా బ్యాటింగ్ కోచ్‌గా యువరాజ్ సింగ్?



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమ్ ఇండియా బ్యాటింగ్ కోచ్‌గా యువరాజ్ సింగ్ నియామకంపై మాజీ ఇంగ్లండ్ స్పిన్నర్ మోంటీ పనేసర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. భారత జట్టు బ్యాటింగ్ విభాగం మరింత బలోపేతం కావాలంటే యువీ వంటి అనుభవం ఉన్న ఆటగాడు జట్టుతో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒత్తిడి సమయాల్లో పరుగుల వరద పారించడంలో యువరాజ్ సింగ్ దిట్ట అని, అతని మార్గదర్శకత్వం జట్టుకు ఎంతో అవసరమని పనేసర్ స్పష్టం చేశారు. టెస్టులు మరియు వన్డే ఫార్మాట్లలో భారత జట్టుకు యువరాజ్ సింగ్ సరైన ఎంపిక అని పనేసర్ బలంగా నమ్ముతున్నారు. గంభీర్ ప్రధాన కోచ్‌గా ఉన్న ప్రస్తుత తరుణంలో, యువరాజ్ కూడా బ్యాటింగ్ కోచ్‌గా చేరితే ఆ కాంబినేషన్ అద్భుతంగా ఉంటుందని ఆయన విశ్లేషించారు. మైదానంలో దూకుడుగా ఉంటూనే, వికెట్ల పతనాన్ని ఎలా అడ్డుకోవాలో యువ ఆటగాళ్లకు నేర్పించడంలో యువీ శైలి ప్రత్యేకం అని ఈ సందర్భంగా పనేసర్ కొనియాడారు. యువరాజ్ సింగ్‌కు కోచింగ్‌లో ఇప్పటికే మంచి పట్టు ఉందని చెప్పడానికి శుభ్‌మన్ గిల్ మరియు అభిషేక్ శర్మలే నిదర్శనమని పనేసర్ గుర్తు చేశారు. ఈ ఇద్దరు యువ బ్యాటర్లు యువీ పర్యవేక్షణలో రాటుదేలి అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని, వారి బ్యాటింగ్ టెక్నిక్ మెరుగుపడటంలో సింగ్ కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు. యువ ఆటగాళ్ల మానసిక స్థితిని అర్థం చేసుకుని వారిని సరైన బాటలో నడిపించే సామర్థ్యం యువరాజ్ సొంతమని ఆయన ప్రశంసించారు. ప్రస్తుతం టీమ్ ఇండియా కోచింగ్ సిబ్బందిలో మార్పుల గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. విదేశీ పర్యటనల్లో భారత బ్యాటర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించడానికి యువరాజ్ వంటి దిగ్గజం కోచింగ్ బాధ్యతలు చేపట్టాలని అభిమానులు కూడా కోరుకుంటున్నారు. పనేసర్ చేసిన ఈ సూచనను బీసీసీఐ పరిగణనలోకి తీసుకుంటుందా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది, ఒకవేళ ఇది నిజమైతే భారత క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలవుతుంది.

# గ్లోబల్ స్టార్ ఆ రేంజ్ సౌండ్ చెయ్యాల్సిందే!



మీనాక్షి చౌదరి చీరకు మృదువైన సొబగులు తెస్తుంది



రాజమౌళి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కించిన -ఆర్ఆర్ఆం- మూవీతో రామ్ చరణ్ పాన్ ఇండియా స్టార్‌ల జాబితాలో చేరడం, గ్లోబల్ స్టార్‌గా మారడం తెలిసిందే. ఈ మూవీతో భారీ క్రేజ్‌ని సొంతం చేసుకున్న చరణ్ ఆ తరువాత దాన్ని కాపాడుకోవడంలో విఫలం అవుతున్నాడనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. కారణం శంకర్‌తో చేసిన పాన్ ఇండియా మూవీ-గేమ్ ఛేంజర్- బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలవడమే. అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అందులో సగాన్ని కూడా రాబట్టలేక తీవ్ర నిరాశకు గురి చేసింది. -ఆర్ఆర్ఆర్- వంటి పాన్ ఇండియా హిట్ తరువాత అదే స్థాయి హిట్‌ని సొంతం చేసుకోవాలని ప్రయత్నించిన చరణ్‌కు -గేమ్ ఛేంజర్- ఓ నైట్‌మేర్‌లా మారి షాక్ ఇచ్చింది. మూడేళ్ల శ్రమ కూడా వృధాకావడంతో ఇప్పుడు చరణ్ తదుపరి ప్రాజెక్ట్‌ని చాలా తెలివిగా ప్లాన్ చేసుకున్నాడట. అదే -పెద్ది-ఉప్పెన-వంటి బ్లాక్ బస్టర్ మూవీతో తొలి ప్రయత్నంలోనే దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్న బుచ్చిబాబు దీనికి దర్శకుడు. క్రికెట్ గేమ్ చుట్టూ సాగే పీరియాడిక్ లవ్‌స్టోరీగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు.ఆస్కార్ విన్నర్ ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీతో ఎలాగైనా పాన్ ఇండియా లెవెల్లో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకోవాలని, -పెద్ది- విజయంతో మళ్లీ ట్రాక్‌లోకి రావాలని చరణ్ గట్టిగా ప్రయత్నిస్తున్నాడు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలోని కీలక పాత్రల్లో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్, మీర్జాపూర్ నటుడు దివ్యేందు నటిస్తుండగా మరో ముఖ్య పాత్రలో బాలీవుడ్ నటుడు బోమన్ ఇరానీ నటిస్తున్నారు. ఇక అప్పలసూరి పాత్రలో జగపతిబాబు కనిపించబోతున్నారు.రీసెంట్‌గా విడుదల చేసిన ఆయన ఫస్ట్ లుక్ అందరిని షాక్‌కు గురి చేస్తోంది. గుర్తు పట్టలేని విధంగా జగపతిబాబు మేకోవర్ ఉండటంతో అంతా అవాక్కవుతున్నారు. ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన పెద్ది గ్లింప్స్, అందులో చెర్రీ బ్యాటింగ్ చేస్తూ తనదైన మేనరిజంతో ఆడిన షాట్, ఫస్ట్ సింగిల్ చికిరిలో రామ్‌చరణ్ వేసిన స్టెప్స్, రెహమాన్ సంగీతం నెట్టింట ట్రెండ్ అయి సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. 2026 మార్చి 27న పాన్ ఇండియా వైడ్‌గా భారీ స్థాయిలో రిలీజ్ కానున్న ఈ మూవీతో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన రేంజ్‌కు తగ్గట్టుగా సౌండ్ చేయాల్సిందేనని అంతా అంటున్నారు. కంటెంట్, క్యారెక్టర్ డిజైన్ చేసిన విధానం, రెహమాన్, రత్నవేలు, నవీన్ నూలి వంటి టాప్ నాచ్ టెక్నీషియన్స్‌తో చేస్తున్న %-%పెద్ది%-%తో ఈ సారి చరణ్ గట్టిగా సౌండ్ చేసి పాన్ ఇండియాకు మించి బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకోవాల్సిందేనని అంతా అంటున్నారు. ఫ్యాన్స్ కూడా ఇదే ఫీలవుతూ చరణ్ నుంచి బ్లాక్ బస్టర్ హిట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



దీపికా పిల్లి తన తాజా స్నాప్‌లలో స్వచ్ఛమైన సాంప్రదాయ మనోజ్ఞతను తీసుకువస్తుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com